RNI Regd No. 06225/99

## సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 320.00 |
| 2. | సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు - 3 భాగాలు | 750.00 |
| 3. | పరివ్రాజకుల కరదీపిక | 180.00 |
| 4. | నవయుగ సాహిత్యము | 180.00 |
| 5. | నవ్యయుగావతరణకు ఏకాదశ పుష్పాలు | 140.00 |
| 6. | సూర్యకిరణ విజ్ఞానము | 110.00 |
| 7. | ఆహార విజ్ఞానము | 110.00 |
| 8. | వేదమయ జీవనము | 90.00 |
| 9. | రహస్య జ్యోతిర్విద్య | 60.00 |
| 10. | అకల్ట్ అనాటమీ, వేదిక్ వాస్తు, అస్ట్రాలజీ, హోమియోపతి | 60.00 |
| 11. | గహనా కర్మణో గతిః | 50.00 |
| 12. | ప్రాక్టికల్ థియాసఫీ | 50.00 |
| 13. | అనుగ్రహ మాలామంత్రము | 30.00 |
| 14. | టైమ్ మేనేజ్‌మెంట్ | 25.00 |
| 15. | విశిష్ట యోగసాధనలు - 1 | 25.00 |
| 16. | శ్రీసూక్తము | 20.00 |

**ప్రతులకు :**


| | | |
|---|---|---|
| ✧ గురు సీతారామ్ | భీమవరం | 90106 47325 |
| ✧ శ్రీమతి బి. అనూరాధ | రేపల్లె | 90309 80315 |
| ✧ శ్రీమతి కె. సౌజన్య | విశాఖపట్నం | 98858 74477 |
| ✧ శ్రీమతి ఎమ్.వి. సుబ్బులు | హైదరాబాద్ | 94909 94835 |

భూమి స్వర్గముగా మారటానికి
మానవజాతి సాధించవలసిన
5 లక్ష్యాలు

ఒకే శక్తి - సూర్యకిరణాల శక్తి
ఒకే ధర్మము - దేహములే దేవాలయాలు
ఒకే ఐశ్వర్యము - ఎల్లలు లేని యుద్ధాలు లేని ప్రపంచము
ఒకే భాష - ప్రేమ, మౌనము
ఒకే కరెన్సీ - ఒకే వినిమయ సాధనము

# స్వర్ణయుగము

నూతన యుగపు మాసపత్రిక



మన రాష్ట్రంలోని తెలంగాణ, ఆంధ్ర, రాయలసీమ అనే ప్రాంతాల యొక్క ఆచార వ్యవహారాలలో చాలా స్పష్టమైన వైరుధ్యం ఉంది.

అందుచేత ఈ మూడు ప్రాంతాలు తమ ప్రాంత ప్రజల మనో భావాలకు అనుగుణ్యంగా స్వయంపాలన సాగించుకుంటేనే శ్రేయోదాయకంగా ఉంటుంది.

ఈ మూడు ప్రాంతాల మధ్య ఒక సారూప్యత కూడా ఉంది. అదే తెలుగు భాష.

అందుచేత ఈ మూడు ప్రాంతాలు శాసనాధికారం కలిగిన "ప్రాంతీయ మండళ్ళు" ఏర్పాటు చేసుకుని, ఒకే సమైక్య రాష్ట్రం యొక్క ఛత్రంలో ఉండటమే తెలుగు ప్రజల అభివృద్ధికి ఎంతో మేలు చేస్తుంది.

రూ. 20.00 ఫిబ్రవరి 2014 98

## విషయ సూచిక


✧ భగవంతుడి మీద మనకు నమ్మకం ఉంటే
ఆయనకు అనుగుణ్యంగా మనం జీవించాలి 4

✧ భూమి స్వర్గంగా మారాలి అంటే
మానవుడు విశ్వమానవుడిగా పరిణతి చెందాలి 9

✧ స్వయంపాలన, సమైక్యత అనే ఆదర్శాలను
తెలుగువారు ప్రపంచానికి అందజేయాలి 15

✧ స్వయంపాలన అనేది దేశానికి, రాష్ట్రానికే కాదు,
ప్రతీ ప్రాంతానికీ, ప్రతీ గ్రామానికీ విస్తరించాలి 22

✧ అధికార వికేంద్రీకరణ జరిగినప్పుడే ప్రపంచం
"వసుధైక కుటుంబకమ్"గా మారుతుంది 25



సంపుటి - 9 సంచిక - 2

స్వర్ణయుగము మాసపత్రిక

సంవత్సర చందా : రూ. 240.00

ఆంధ్రా బ్యాంక్ ఆన్‌లైన్ ఎకౌంట్ నెం.
00461 00110 20050
IFSC Code : ANDB 0000046



చందా పంపించవలసిన చిరునామా :
పి. సీతారాముడు
అఖండ గురుసత్తా యోగవిద్యా [illegible]
7-1-4/2, ఓవర్ బ్రిడ్జ్ ప్రక్కన.
భీమవరం - 534 201, ప.గో. జిల్లా
ఫోన్ నెం. : 90106 47325
78421 33860



Printed and Published by P. Sita Ramudu and Printed at Akhanda Gurusatta [illegible]
Bhimavarm and Published at 7-1-4/2, N. Agraharam, Bhimavaram, W.G. Dt. A.P.
Editor : P. Sita [illegible]






పండిత శ్రీరామ శర్మ ఆచార్య

ఈ దిగువ పరిజనుల భాగస్వామ్యముతో ఈ సంచిక వెలువడినది

| | |
|---|---|
| శ్రీమతి జి. జయప్రద | హైదరాబాద్ |
| శ్రీ టి. నాగ మల్లేశ్వరరావు | రేపల్లె |
| శ్రీమతి పి. రాధా సక్కుబాయి | గుంటూరు |
| శ్రీమతి కె. సౌజన్య | విశాఖపట్నం |
| శ్రీమతి బి. అనూరాధ | రేపల్లె |
| శ్రీమతి ఏ.వి. మీనాబాయి | హైదరాబాద్ |
| శ్రీ ఎమ్. నారాయణరావు | హైదరాబాద్ |
| శ్రీ పి. బంగార్రాజు | అంతర్వేదిపాలెం |
| శ్రీమతి ఎమ్. సరళాకుమారి | విశాఖపట్నం |
| శ్రీ పి. వెంకట రమణ | బెర్హంపూర్ |
| శ్రీమతి ఏ. శోభ | హైదరాబాద్ |
| శ్రీ జి.వి. సుబ్బారావు | విశాఖపట్నం |
| శ్రీ టి.వి.ఎస్. నాగేశ్వరరావు | యలమంచిలి |

పై పరిజనులు అందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు

గురు సీతారామ్

# భగవంతుడి మీద మనకు నమ్మకం ఉంటే ఆయనకు అనుగుణ్యంగా మనం జీవించాలి

వివేకానందకి చివరి వరకూ రామకృష్ణ పరమహంస మీద ఎంత అనుమానం ఉండేదో చెప్పటానికి మాస్టరుగారు (డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారు) ఒక సంఘటనని చెబుతూ ఉంటారు.

రామకృష్ణ పరమహంస శరీరాన్ని వదిలేసే ముందు గొంతు క్యాన్సర్‌తో కొన్నాళ్ళు బాధపడ్డారు. ఆయన ఆ వ్యాధితో మంచం మీద లేవలేని స్థితిలో నీరసంగా పడుకుని ఉన్నప్పుడు ఒకరోజు వివేకానంద ఆయన మంచం ప్రక్కనే ఉండి "ఈ స్థితిలో కూడా ఈయన నేను భగవంతుడ్ని అని చెబితే, అప్పుడు ఈయన్ని నమ్ముతాను" అని అనుకుంటాడట.

అప్పుడు రామకృష్ణ పరమహంస అంత లేవలేని స్థితిలో ఉండి కూడా సడన్‌గా లేచి కూర్చుని, "ఎవడు రాముడో, ఎవడు కృష్ణుడో, వాడే ఈ శ్రీరామకృష్ణుడు. నువ్వు నన్ను ఇంకా నమ్మలేవా వివేకానందా?" అంటారట.

వివేకానంద స్థాయి వ్యక్తికే రామకృష్ణ పరమహంసలాంటి వ్యక్తి ఎదురుగుండా ఉన్నప్పటికీ దైవం మీద, దైవీ అనుభూతుల మీద, దైవీ చేతనత్వాన్ని కలిగివున్న వ్యక్తి మీద అనుమానం పొడచూపుతూ ఉండేది.

ఇంక మనలాంటి వారికి దైవం మీద, దైవీ ప్రణాళిక మీద, గురువుల మీద, గురు ప్రణాళిక మీద అపనమ్మకం ఉండటంలో ఆశ్చర్యం ఏముంది?

ఆధునిక విజ్ఞానం ఇంతగా అభివృద్ధి చెందిన ఈ రోజుల్లో కూడా ప్రపంచంలో ఇప్పటికీ నాస్తికుల కంటే ఆస్తికుల సంఖ్యే ఎక్కువ.



కానీ విచిత్రం ఏమిటంటే,

ఈనాటి మన జీవిత విధానంలో నాస్తికుల ప్రవర్తనకీ,
ఆస్తికులమైన మన ప్రవర్తనకి ఏ విధమైనా తేడా కనిపించడం లేదు.

ఎందుకంటే, నాస్తికులు ఎలాగూ భగవంతుడ్ని నమ్మరు కాబట్టి, వాళ్ళ ఇష్టం వచ్చినట్లు, వాళ్ళ స్వభావం ప్రకారం జీవిస్తూవుంటారు.

వాళ్ళ స్వభావం మంచిది అయితే, మంచిగా ప్రవర్తిస్తారు.
ఆ స్వభావం చెడ్డది అయితే, చెడుగా ప్రవర్తిస్తారు.

భగవంతుడి ఉనికిని విశ్వసించే ఆస్తికులమైన మన ప్రవర్తన ఎలా ఉండాలి? భగవంతుడికి ప్రీతిపాత్రంగా ఉండటానికి ప్రయత్నించాలి.

కానీ మనం కూడా మన స్వభావానికి అనుగుణ్యంగా ఇష్టం వచ్చినట్లు జీవిస్తున్నాం తప్ప, భగవంతుడికి అనుగుణ్యంగా ఎక్కడా జీవించడం లేదు.

అందుకే ఈనాటి ఆస్తికుల్ని పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య "ప్రచ్ఛన్న నాస్తికులు" అని పిలిచేవారు. మనం కూడా నాస్తికులమే కాని. ఆస్తికులు అనే ముసుగులో ఉన్న నాస్తికులం.

నిజంగా మనం ఆస్తికులమే అయితే, భగవంతుడి యొక్క వాగ్దానము మరియు వార్నింగ్‌గా కూడా మనం ఎప్పుడూ గుర్తు చేసుకుంటూవుండాలి.

యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత
అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహం (భ.గీ. 4-7)

ఓ అర్జునా! ఎప్పుడెప్పుడు ధర్మము క్షీణించి, అధర్మము వృద్ధియగుచుండునో, అప్పుడప్పుడు నన్ను నేనే సృష్టించుకొనుచుందును (నేను అవతరించుచుందును).

పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్
ధర్మ సంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే (భ.గీ. 4-8)

సాధు, సజ్జనులను సంరక్షించుట కొఱకును, దుర్మార్గులను వినాశ మొన ర్చుట కొఱకును, ధర్మమును లెస్సగ స్థాపించుట కొఱకును నేను ప్రతి యుగము నందును అవతరించుచుందును.

మానవజాతి తమ ఇష్టం వచ్చినట్లు జీవిస్తూ, అధర్మమార్గంలో వెళుతూ ఉంటే, నేను చూస్తూ ఊరుకోను అని ఆయన చాలా స్పష్టంగా చెప్పారు.

ఎప్పుడెప్పుడు ధర్మము క్షీణించి, అధర్మము వృద్ధి చెందుతూ ఉంటుందో, అప్పుడప్పుడు నేను అవతరిస్తాను అన్నారాయన.

ఆ వాగ్దానాన్ని నిలబెట్టుకోవాల్సిన పరిస్థితులే కదా ఇప్పుడు ఉన్నాయి.
ఆయన వార్నింగ్ నెరవేరాల్సిన పరిస్థితులే కదా ఇప్పుడు ఉన్నాయి.

సమాజంలో అధర్మము, అవినీతి పెచ్చుపెరిగిపోయిన ఈ కాలంలో కూడా ఆ అవతారమూర్తి దిగిరాకపోతే, ఆ తరవాత ఇంక వచ్చినా అనవసరం అని మాస్టరుగారు 2001 మార్చి నెలలోనే చెప్పారు.

వాస్తవానికి అవతారమూర్తి అనేక శరీరాలతో భూమి మీద సశరీరంగా ఉండటమే కాకుండా, ఆయన తన దుష్ట శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిచేసుకుని, ప్రస్తుతం శిష్ట రక్షణ కార్యక్రమాలను నెరవేరుస్తున్నాడు అని మాస్టరుగారు ఆ సందర్భంగా తెలియజేశారు.

"కల్కి అవతారము" లేదా "నిష్కళంక ప్రజ్ఞావతారము" గా కీర్తించబడు తోన్న ఆ అవతారమూర్తి ఈ దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కార్యక్రమాల ద్వారా సాధించ దల్చుకున్న లక్ష్యము ఏమిటంటే

"భూమిని స్వర్గంగా మార్చడం"

మానవ సమాజంలో ఐదు రకాలైన పరిస్థితులు ఏర్పడేలా [illegible] అవతారమూర్తి తన పై లక్ష్యాన్ని సాధించదల్చుకున్నారు.



**ఆ ఐదు రకాలైన పరిస్థితులు ఏమిటంటే,**

| | | |
|---|---|---|
| ఒకే శక్తి | - | సూర్యకిరణాల శక్తి |
| ఒకే ధర్మము | - | దేహములే దేవాలయాలు |
| ఒకే విశ్వము | - | ఎల్లలు లేని, యుద్ధాలు లేని ప్రపంచము |
| ఒకే భాష | - | ప్రేమ, మౌనము |
| ఒకే కరెన్సీ | - | ఒకే వినిమయ సాధనము |

భగవంతుడే ఈ సృష్టిని, ఇందులోని సమస్త ప్రాణుల్ని సృష్టించాడు అని మనం విశ్వసిస్తే, ఈ సమస్త ప్రాణుల్ని భగవంతుడు ఎలా భావిస్తాడు?

ఈ సమస్త ప్రాణుల్ని తన కుటుంబంగా భావిస్తాడు.
ఈ సమస్త ప్రాణులు స్వర్గ సౌఖ్యాలతో జీవించాలి అని భావిస్తాడు.

తన సృష్టి యొక్క తొలి దశలో కాకపోయినా, ఏదో ఒకనాటికి అన్ని ప్రాణులు అన్యోన్య ప్రేమానురాగాలతో జీవించే స్వర్గీయ వాతావరణాన్ని భూమి మీద ఏర్పాటు చేయాలి అని భావిస్తాడు.

బాధ్యతా గుణంతో కూడిన ప్రతీ సాధారణ వ్యక్తీ, తన కుటుంబంలోని వారందరూ ఏ లోటూ లేకుండా సుఖ సంతోషాలతో గౌరవంగా జీవించాలి అని, అందరూ కలిసి మెలిసి జీవించాలి అని కోరుకోవడమే కాకుండా, ఆ పరిస్థితి ఏర్పడటానికి కావలసిన ప్రయత్నాన్ని కూడా చాలా మనస్ఫూర్తిగా చేస్తాడు.

అదే విధంగా జగత్పిత అయిన ఆ భగవంతుడు కూడా తన కుటుంబ సభ్యులు అయిన సమస్త ప్రాణులు "ఒకే కుటుంబం" గా స్వర్గీయ వాతావరణం లో జీవించడానికి కావలసిన ప్రయత్నం చేస్తాడు కదా!

సర్వ సమర్థుడు అయిన ఆయన యొక్క ప్రయత్నం తప్పకుండా సఫలం అవుతుంది కదా! అందుచేత ఆయన చేసేది ప్రయత్నం కాదది, భగవత్ కార్యం.

అందుచేత ఇప్పుడు భగవంతుడు నెరవేర్చదల్చుకున్న అవతార కార్యం అయిన "భూమిని స్వర్గంగా మార్చడం" అనేది తప్పకుండా నెరవేరి తీరుతుంది.

ఇక్కడే మనకు వివేకానందకు వచ్చిన అనుమానం వస్తూవుంటుంది.

భగవంతుడు ఉన్నాడు, ఆయన మానవ శరీరంతో అవతరిస్తాడు అనే విషయంలో వివేకానందకి కూడా నమ్మకం ఉంది. కానీ రామకృష్ణ పరమహంస ఆ భగవదవతారమా? కాదా? అనే దాంట్లో సందేహం వచ్చేది.

భగవంతుడు తన కుటుంబ సభ్యులైన సమస్త ప్రాణులు ఆనందంగా జీవించడానికి తగిన స్వర్గీయ వాతావరణం భూమి మీద నెలకొల్పాలని భావిస్తాడు అనే దాంట్లో మనం కూడా సందేహించం. కానీ ఆ భగవత్ కార్యం ఇప్పుడు జరుగుతోంది అంటేనే మనం సందేహిస్తాం.

వాస్తవానికి ఆ భగవత్ కార్యం ఇప్పుడు జరుగుతోన్నా, జరగకపోయినా, నిజంగా మనం ఆస్తికులం అయితే, సమస్త ప్రాణులు ఒకే కుటుంబంగా జీవించాలి, భూమి స్వర్గంగా మారాలి అనే కోరికను నిరంతరం కోరుకుంటూ ఉండటమే కాకుండా, ఆ కోరికకు అనుగుణ్యంగా మనం జీవించాలి.

ఎందుకంటే, అది భగవంతుడికి ఉండే కోరిక కనుక.

నిజంగా మనం భగవత్ భక్తులం అయితే,
సహజంగానే మనం ఆ విధంగా జీవిస్తాం.

కానీ మనలో ఆ స్థాయి భక్తి లేదు కనుక, మహాత్ములు చెప్పే సందేశం మీద విశ్వాసం ఉంచి, ప్రపంచంలో జరుగుతోన్న సంఘటనలను పరిశీలిస్తే, అవతారమూర్తి యొక్క కార్యక్రమాలు మనకు అర్థమవటమే కాకుండా, మన జీవితాలను కూడా అందుకు అనుగుణ్యంగా మార్చుకోగలుగుతాం.



# భూమి స్వర్గంగా మారాలి అంటే, మానవుడు విశ్వమానవుడిగా పరిణతి చెందాలి

మరణశయ్య మీద ఉండి కూడా రామకృష్ణ పరమహంస "ఎవడు రాముడో, ఎవడు కృష్ణుడో, వాడే ఈ శ్రీరామకృష్ణుడు" అని చెప్పగలిగారో,

అదే విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన బిల్లు పార్లమెంటుకు చేరుకుంటోన్న ఈ తరుణంలో కూడా విజయవాడ ఎంపీ శ్రీ లగడపాటి రాజగోపాల్ "రాష్ట్ర విభజన జరుగదు. జరిగితే నేను రాజకీయాల నుండి తప్పుకుంటాను" అని 31.1.14 న ప్రకటించారు.

"డూ ఆర్ డై" సంకల్పం అంటే అది.
"నేను అనుకున్నది జరగాలి. లేకపోతే నేను ఉండను!"

అదే విధంగా 9 కోట్ల మంది తెలుగు ప్రజలే "ఒకే రాష్ట్ర ప్రభుత్వం" యొక్క ఛత్రంలో కలిసివుండలేక, రాష్ట్రం రెండు ముక్కలు అవ్వడానికి సిద్ధంగా ఉన్న ఈ తరుణంలో కూడా స్వర్ణయుగము మాసపత్రిక ఏం చెబుతోంది అంటే,

శ్రీ ప్రపంచంలోని అన్ని దేశాలతో, అన్ని ప్రాంతాలతో కూడుకొనివుండే "ఒకే విశ్వ ప్రభుత్వం" రానున్న కొద్ది సంవత్సరాలలోనే ఏర్పడుతుంది.

-- ఈ "ఒకే విశ్వ ప్రభుత్వం" యొక్క ఏర్పాటు
తెలుగువారి యొక్క నేతృత్వంలోనే జరుగుతుంది.

రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే అనేక రకాల ఆహార ఉత్పత్తులు అన్ని ప్రాంతాలలోను ఒకే పరిమాణంలో ఉత్పత్తి అవ్వవు.

వరి, చెరకు కొన్ని ప్రాంతాలలో ఎక్కువగా ఉత్పత్తి అయితే, పప్పు ధాన్యాలు, వేరుశనగ ఇంకొన్ని ప్రాంతాలలో అధికంగా ఉత్పత్తి అవుతున్నాయి.

కాయగూరలు కొన్ని ప్రాంతాలలో ఎక్కువగా ఉత్పత్తి అయితే, ప్రత్తి, మొక్కజొన్న మొదలైనవి ఇంకొన్ని ప్రాంతాలలో అధికంగా ఉత్పత్తి అవుతున్నాయి.

ఈ విధంగా అన్ని ప్రాంతాలలో అన్ని రకాల ఆహార ఉత్పత్తులు ఉత్పత్తి కానప్పటికీ, ఈ ప్రాంతాలు అన్నీ ఒకే రాష్ట్ర ప్రభుత్వం యొక్క ఏలుబడిలో ఉండటం వలన, అన్ని ప్రాంతాల అవసరాలు తీరిన తరవాత మాత్రమే వాటిని ఇతర రాష్ట్రాలకు ఎగుమతి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనుమతి ఇస్తుంది.

- ఈ విధంగా రాష్ట్రంలోని ఒక ప్రాంతంలో ఉండే లోటు, ఇంకొక ప్రాంతంలోని అధిక ఉత్పత్తితో పూర్తి చేయబడుతోంది.

-- అదే విధంగా దేశం మొత్తం మీద చూసుకుంటే, ఒక రాష్ట్రంలో ఉండే లోటు, ఇంకొక రాష్ట్రంలోని అధిక ఉత్పత్తితో పూర్తి చేయబడుతోంది.

ఇటీవల దేశంలోని అనేక ప్రాంతాలలో ఉల్లిపాయల ధరలు కిలో వంద రూపాయల స్థాయికి చేరుకున్నప్పుడు కేంద్ర ప్రభుత్వం వాటి ఎగుమతుల మీద షరతులు విధించింది. దానితో ఉల్లిపాయల ధర సాధారణ స్థితికి చేరుకుంది.

కేంద్ర ప్రభుత్వం ఆ చర్య తీసుకోకపోతే, ఉల్లిపాయల్ని అధికంగా పండించే మహారాష్ట్ర మొదలైన కొన్ని రాష్ట్రాల రైతులకు అధిక లాభాలు వచ్చిన ప్పటికీ, దేశంలోని అధిక సంఖ్యాక ప్రజలు దాని వల్ల చాలా ఇబ్బంది పడేవారు.

ఈ విధంగా వివిధ రాష్ట్రాలతో కలిసి భారతదేశం మొత్తానికి ఒక సమైక్య కేంద్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకోవడం ద్వారా వివిధ రాష్ట్రాలలోని లోటుపాట్లను సరిచేసుకుంటూ, పరస్పరం ప్రయోజనాన్ని పొందుతూ, మనం అందరం జీవనం సాగించగలుగుతున్నాం.



- అదే విధంగా ప్రపంచంలోని అన్ని దేశాలతో కూడిన "విశ్వ ప్రభుత్వం" ఏర్పడితే, ప్రపంచ దేశాలు తమ లోటుపాట్లను సరిచేసుకుంటూ, పరస్పర సహకారంతో మానవజాతి మరింత సుఖజీవనాన్ని పొందగలుగుతుంది.

అప్పుడే ఆ విశ్వ ప్రభువు యొక్క ఆకాంక్ష నెరవేరుతుంది.

**ఆ విశ్వ ప్రభువు యొక్క ఆకాంక్ష ఏమిటంటే,**

వసుధైక కుటుంబకమ్ ఏర్పడాలి.

మానవజాతి మొత్తం ఒకే కుటుంబంగా జీవించాలి.

ఎందుకు ఆయనకు ఆ ఆకాంక్ష ఉంటుందో, ఎందుకు ఆయనకు ఆ కోరిక ఉంటుందో, మనం ఇంతకు ముందే చర్చించుకున్నాం.

భూమి మీద ఉన్న సమస్త ప్రాణులు ఆయన యొక్క కుటుంబమే.

ఈ సమస్త ప్రాణులకు ఆయన యొక్క ప్రాణశక్తే ఆధారం.

"ఆయన యొక్క ప్రాణశక్తి ఆధారంగానే నేను జీవనం సాగిస్తున్నాను, సమస్త ప్రాణులు జీవనం సాగిస్తున్నాయి" అనే భావన ఉన్న వ్యక్తే నిజమైన ఆస్తికుడు, నిజమైన భగవద్భక్తుడు.

అందుచేత భగవద్భక్తుడు సహజంగానే సమస్త ప్రాణుల్ని భగవంతుని యొక్క కుటుంబంగా, తన యొక్క కుటుంబంగా భావిస్తాడు.

అందుకే వివేకానంద "భూమి మీద ఉన్న ఒక కుక్కకి కూడా మోక్షం వచ్చే వరకు నాకు మోక్షం అక్కరలేదు" అన్నారు.

భగవద్భక్తి యొక్క పరాకాష్ఠ అది.

భగవద్భక్తుడే కాదు, మానవత్వం యొక్క శిఖరాలకు చేరుకున్న నాస్తికుడు కూడా అన్ని ప్రాణుల యొక్క ఆనందాన్ని కోరుకుంటూవుంటాడు.

❖ అందుచేత ఈ విశ్వ కుటుంబ భావన అనేది మానవ అంతరంగంలోనే నిక్షిప్తమై ఉంది.

-- అతని మదిలో ఈ విశ్వ కుటుంబ భావన ఎంతగా పెరిగితే,
అతడు అంతగా మహాత్ముడుగా, దేవమానవుడిగా పరిణతి చెందుతాడు.

రామకృష్ణ పరమహంసలో ఈ విశ్వ కుటుంబ తాదాత్మ్య భావం పరాకాష్టకి చేరుకుంది. అందుకే ఆయన "నేనే ఆ భగవంతుడ్ని!" అని చెప్పుకోగలిగారు.

ఒకరోజు రామకృష్ణ పరమహంస గంగానది ఒడ్డున ఉండగా దూరంగా ఉన్న ఒక వ్యక్తి అక్కడున్న పశువుని అదిలిస్తూ, దానిని రెండు దెబ్బలు కొట్టాడట. ఆ రెండు దెబ్బల వాతలు రామకృష్ణ పరమహంస వీపు మీద ఎర్రగా కందిపోయి కనిపించాయట. ఆయనలో విశ్వ కుటుంబ తాదాత్మ్య భావం అంతగా ఉండేది.

ఇంకొక సంఘటన కూడా ఆయన యొక్క ఈ విశ్వ కుటుంబ తాదాత్మ్య భావం యొక్క పరాకాష్టని తెలియజేస్తుంది.

రామకృష్ణ పరమహంస గొంతు క్యాన్సర్ వ్యాధితో బాధపడుతూ ఉన్నప్పుడు, ఆహారం కూడా ఏదీ మ్రింగలేకపోయేవారు.

ఆయన బాధ చూడలేక ఒక రోజు వివేకానంద, శారదామాత "ఆ వ్యాధిని నయం చేయమని కాళీమాతని అడగండి" అని రామకృష్ణ పరమహంసని కోరారట.

ఆయన "సరే!" అని "రాత్రికి అమ్మను అడుగుతాను!" అన్నారట.

చాలా రోజుల తరవాత ఆ రోజు రాత్రి వివేకానంద, శారదామాత చాలా హాయిగా నిద్రపోయారు అని మాస్టరుగారు చెబుతారు.

ఎందుకంటే, రామకృష్ణ పరమహంస అడిగితే అమ్మ తప్పకుండా ఆ వ్యాధిని నయం చేస్తుంది అనే ఆనందంతో చాలా హాయిగా నిద్రపోయారట.



మర్నాడు ప్రొద్దుటే ఇద్దరూ రామకృష్ణ పరమహంస దగ్గరకు వెళ్ళి "అమ్మ ఏం అంది?" అని అడిగారట.

"బాగా తిట్టింది" అన్నారట ఆయన. "ఇన్ని నోళ్ళతో తింటున్నావు. ఇంకా నీ నోటితో కూడా తినాలా? అని అమ్మ తిట్టింది" అన్నారట.

విశ్వ కుటుంబ తాదాత్మ్య భావం యొక్క పరాకాష్ట అది.

రామకృష్ణ పరమహంస అనే కాదు, ప్రతీ మహాత్ముడిలోను, ప్రతీ ఆదర్శవంతుడిలోను ఈ విశ్వ కుటుంబ తాదాత్మ్య భావం పరాకాష్ట చెందివుంటుంది.

❖ అందుచేత సాధారణ మానవుడు, దేవమానవుడిగా పరిణతి చెందాలి అంటే, అతనిలో ఈ విశ్వ కుటుంబ భావన పరాకాష్ట చెందాలి.

శ్రీ మానవజాతి ఈ విధంగా దేవ మానవజాతిగా పరిణతి చెందినప్పుడే భూమి స్వర్గంగా మారుతుంది.

-- అప్పుడే ఆ భగవంతుడి యొక్క ఆకాంక్ష నెరవేరుతుంది.

సాధారణ మానవుల యొక్క ఆకాంక్షలు వ్యక్తిగత జీవితం, కుటుంబ జీవితం వరకే పరిమితమై ఉంటాయి.

కానీ దేశభక్తి ఉన్న వ్యక్తులకు దేశంలోని ప్రజలు అందరూ నా వాళ్ళే అనే భావన చాలా ఎక్కువగా ఉంటుంది. అంటే వాళ్ళలో ఆ కుటుంబ భావన మొత్తం దేశానికి విస్తరించి ఉంటుంది.

సాధారణ మానవుల కంటే దేశభక్తి ఉన్న వ్యక్తుల్ని మనం ఆదర్శవంతులుగా కీర్తిస్తాం కదా!

కానీ మనం మహాత్ములం అవ్వాలి అంటే, దేవ మానవులం అవ్వాలి అంటే, ఈ దేశభక్తి యొక్క పరిధిని దాటి విశ్వ మానవులం అవ్వాలి.

ప్రస్తుతం మనం ఆంధ్రప్రదేశ్‌ని మన రాష్ట్రం అని భావిస్తున్నాం.
భారతదేశాన్ని మన దేశం అని భావిస్తున్నాం.
అదే విధంగా మొత్తం ప్రపంచాన్ని "మన విశ్వం" అని భావించగలగాలి.

ఈ విధంగా మన యొక్క ఆలోచనా విధానం మొత్తం ప్రపంచానికి విస్తరించి, మనం విశ్వమానవులుగా పరిణతి చెందటానికి "ఒకే విశ్వ ప్రభుత్వం" చాలా దోహదం చేస్తుంది.

మన యొక్క కుటుంబ భావనని విశ్వవ్యాప్తం చేయడానికే ఈనాటి రవాణా, కమ్యూనికేషన్ వ్యవస్థలు మానవజాతికి అందజేయబడ్డాయి.

✣ ఇప్పటికే మనం ఉద్యోగ, వ్యాపారాల్లో "విశ్వ మానవులం" అయిపోయాం.
-- మన యొక్క అంతరంగాలలో కూడా మనం "విశ్వ మానవులం" అవ్వాలి.

ఒక వైపు ప్రకృతి మనల్ని ఇప్పటికే భౌతికంగా విశ్వ మానవులుగా తయారు చేసేసింది. కానీ మన అంతరంగాలలోని స్వార్థం వలన ఈ రోజు సమైక్య రాష్ట్రం రెండు ముక్కలు కావడానికి సిద్ధంగా ఉంది.

ఆదర్శవంతుడైన పాలకుడు ప్రజలందరినీ తన కన్నబిడ్డలుగా భావిస్తాడు.

అటువంటి నిస్వార్థంతో కూడిన కుటుంబ భావన ఉన్న పాలకులు ఉండివుంటే, ఈ విభజన అంశం తెర మీదకి వచ్చివుండేది కాదు.

✣ విభజన కారణంగా తలయెత్తే పరిస్థితులు మన పాలకుల యొక్క అంతరంగాలను మారుస్తాయి అని,
ఒక సరిక్రొత్త సమైక్య ఆంధ్రప్రదేశ్ ఆవిర్భవిస్తుంది అని,
తద్వారా "విశ్వ ప్రభుత్వం" ఏర్పడటానికి కావలసిన విధివిధానాలను తెలుగువారు ప్రపంచానికి అందజేస్తారు అని భావిద్దాం.



# స్వయంపాలన, సమైక్యత అనే ఆదర్శాలను తెలుగువారు ప్రపంచానికి అందజేయాలి

మహాత్ముల యొక్క సందేశాల ప్రకారం ఈనాడు భగవంతుడి యొక్క సంకల్పం ఏమిటంటే, "ఒకే విశ్వం" ఏర్పడాలి.

ఈనాడు ప్రపంచం అమెరికా, రష్యా, చైనా, ఇండియా, జపాన్ ... ఇలా రకరకాల దేశాల పేరుతో ఖండితమైపోయి ఉంది.

దీని వల్ల ప్రతీ దేశమూ తన స్వీయ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇస్తూ వుండటంతో. అది చివరకు ఘర్షణలకు, యుద్ధాలకు కారణం అవుతోంది.

"ఒకే విశ్వ ప్రభుత్వం" ఏర్పడితే మొట్టమొదట కలిగే ప్రయోజనం ఏమిటంటే, వివిధ దేశాలు మిలటరీ మీద చేసే ఖర్చు తగ్గుతుంది.

ఒక్క మన దేశమే ఈ సంవత్సరం మిలటరీ మీద 2,00,000 కోట్ల రూపాయలకు పైగా ఖర్చు చేస్తోంది.

అమెరికా మిలటరీ మీద చేసే ఖర్చు మనకంటే 10 రెట్లు ఉంటుంది.

ఇతర దేశాలు ఆక్రమణ చేస్తాయేమో అనే యుద్ధభయంతో ఈ విధంగా కొన్ని కోట్ల కోట్ల రూపాయల్ని ప్రపంచ దేశాలు ఖర్చు చేస్తున్నాయి.

విశ్వ ప్రభుత్వం ఏర్పడితే, ఈ మిలటరీ వ్యయం తప్పుతుంది.

మన దేశంలోని పౌరులు ఏ రాష్ట్రానికి చెందినప్పటికీ, వారు ఏ రాష్ట్రంలో అయినా నివశిస్తూ, ఉద్యోగ, వ్యాపారాలు చేసుకోవచ్చు. ఒక రాష్ట్రం నుండి ఇంకొక రాష్ట్రానికి వెళ్ళడానికి ఎటువంటి వీసాలు, పాస్‌పోర్ట్‌లు అక్కర్లేదు.

అదే విధంగా విశ్వ ప్రభుత్వం ఏర్పడితే, ఒక దేశం నుండి ఇంకొక దేశానికి వెళ్ళడానికి వీసాలు, పాస్‌పోర్ట్‌ల అవసరం ఉండదు.

మనిషి చాలా స్వేచ్ఛగా ప్రపంచంలో ఎక్కడైనా సంచరించవచ్చు.

☆ అప్పుడే మనిషిలో నేను విశ్వ నాగరికుడిని అనే భావం బలపడుతుంది. అప్పుడే మనిషిలో నేను విశ్వ సృజేత యొక్క సంతానాన్ని అనే భావం బలపడుతుంది.

శ్రీ సృష్టికర్తతో మానవుడికి ఉన్న ఈ సంబంధాన్ని గుర్తించి, దానికి అనుగుణ్యంగా జీవించినప్పుడే మనిషి దేవ మానవుడు అవుతాడు.

అందుచేత మనిషి మహాత్ముడిగా మారాలి,<br>
మానవజాతి దేవమానవజాతి అవ్వాలి,<br>
భూమి స్వర్గంగా మారాలి అంటే,<br>
ఒకే విశ్వ ప్రభుత్వం తప్పకుండా ఏర్పడి తీరాలి.

ఆ ఒకే విశ్వ సామ్రాజ్యంలో కూడా వివిధ దేశాలు, వివిధ రాష్ట్రాలు. వివిధ ప్రాంతాలు అనే సరిహద్దు రేఖలు ఉంటాయి.

కానీ అవి ఇప్పుడున్న మాదిరిగా కాకుండా కేవలం పరిపాలనా సౌలభ్యం కోసం మాత్రమే ఉంటాయి అని పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య తెలియజేశారు.

☆ అందుచేత పరిపాలనా సౌలభ్యం కోసం ఎన్ని విభజన రేఖలు అయినా ఉండవచ్చు.

-- కానీ ఆ విభజనలు అన్నింటికి ఆధారంగా ఒక సమైక్యత కూడా ఉండాలి.

మన దేశంలో కూడా వివిధ రాష్ట్రాలు అనే విభజన రేఖలు ఉన్నాయి.



దేశం యొక్క పరిపాలనా సౌలభ్యం కోసం ప్రజలు మాట్లాడే భాష ఆధారంగా భాషాప్రయుక్త రాష్ట్రాలు అనే అనేక విభజన రేఖల్ని మనం దేశంలో ఏర్పాటు చేసుకున్నాం.

కాశ్మీరీ భాష మాట్లాడే ప్రజలతో జమ్మూ కాశ్మీర్,<br>
గుజరాతీ భాష మాట్లాడే ప్రజలతో గుజరాత్,<br>
బెంగాలీ భాష మాట్లాడే ప్రజలతో పశ్చిమ బెంగాల్,<br>
మరాఠీ భాష మాట్లాడే ప్రజలతో మహారాష్ట్ర,<br>
తమిళం భాష మాట్లాడే ప్రజలతో తమిళనాడు,<br>
తెలుగు భాష మాట్లాడే ప్రజలతో ఆంధ్రప్రదేశ్,<br>
ఈ విధంగా దేశంలోని రాష్ట్రాలు అన్నీ భాష ప్రాతిపదికగా ఏర్పడ్డాయి.

ఈ రాష్ట్రాలు అన్నీ ఒక వైపు మన దేశం ఏర్పాటు చేసుకున్న రాజ్యాంగానికి లోబడి ఉంటూనే, రెండవ వైపు స్వయంపాలనను కూడా కలిగివున్నాయి.

భాష ఆధారంగా ఏర్పడిన ఈ రాష్ట్రాల వలన ఒక వైపు పరిపాలనా సౌలభ్యం కలగటమే కాకుండా, "భిన్నత్వంలో ఏకత్వం" అనే ఆదర్శాన్ని మన దేశం ప్రపంచానికి అందజేయగలిగింది.

1947 నాటికి మన దేశంలోని వివిధ ప్రాంతాల యొక్క విభజన రేఖలు స్థానిక ప్రజల పరిపాలనకు అనుగుణ్యంగా కాకుండా, బ్రిటిషర్స్ యొక్క ప్రయోజనాల అనుగుణ్యంగా ఉండేవి.

☆ అదే విధంగా ఈనాటి ప్రపంచ దేశాల యొక్క విభజన రేఖలు కూడా యురోపియన్ దేశాల వారు ప్రపంచాన్ని వలస రాజ్యాలుగా మార్చడం వలన, మరియు రెండవ ప్రపంచ యుద్ధం తరవాత ఏర్పడిన పరిస్థితులు కారణంగా "విభజించి పాలించు" అనే సూత్రంతో ఏర్పడినవే.

అఖండ భారతదేశాన్ని పాశ్చాత్య దేశాల వారు "ఇండియా, పాకిస్థాన్, బర్మా, నేపాల్, భూటాన్, టిబెట్‌లుగా విడగొట్టారు.

కొరియాను ఉత్తర కొరియా, దక్షిణ కొరియాలుగా విడగొట్టారు.

జర్మనీని తూర్పు జర్మనీ, దక్షిణ జర్మనీగా విడగొట్టారు.

ఇటీవలి కాలంలో కూడా సూడాన్‌ను ఉత్తర సూడాన్, దక్షిణ సూడాన్‌గా విడగొట్టారు.

☆ ఆసియా, ఆఫ్రికా, ఉత్తర అమెరికా, దక్షిణ అమెరికా, ఆస్ట్రేలియా ఖండాలలోని వివిధ దేశాల యొక్క సరిహద్దు రేఖలు అన్నీ కూడా
"బలవంతుడిదే రాజ్యం",
"విభజించు పాలించు"
అనే సూత్రాలు ఆధారంగా ఏర్పడిన అసహజమైన రేఖలే.

న్యాయాన్ని, ఔచిత్యాన్ని దృష్టిలో ఉంచుకుంటే ఈ విభజన రేఖలు వేరే విధంగా ఉండివుండేవి అని పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య తమ "సూక్ష్మీకరణ సాధన" పుస్తకంలో తెలియజేశారు.

☆ మనకు స్వాతంత్ర్యం వచ్చిన తరువాత బ్రిటిషర్సు ఏర్పరచిన విభజన రేఖలు తొలగించి, మన దేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాలు ప్రాతిపదికగా సరిక్రొత్త భారతీయ అంతర్భాగాలను ఏర్పరచుకొన్నట్లే.

-- వివిధ ప్రజలు యొక్క భాష, ఆచార వ్యవహారాలు మొదలైన సారూప్యత ఆధారంగా ప్రపంచ దేశాల యొక్క పునర్విభజన జరిగితే,

-- ఆ "సహజమైన విభజన రేఖలు" ప్రపంచ దేశాల సమైఖ్యతకు దారితీసి, చివరకు "ఒకే విశ్వ ప్రభుత్వం" తప్పకుండా ఏర్పడుతుంది.

-- తద్వారా మానవజాతి ఒకె కుటుంబంగా జీవిస్తుంది



ఈ విధంగా ప్రపంచ దేశాల యొక్క పునర్విభజన జరగటానికి తెలుగు ప్రజలు ఇంకొక ఆదర్శాన్ని ప్రపంచానికి అందజేయాలి. అది,

స్థానిక స్వపరిపాలన.

భారతదేశంలో భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడటానికి ఆద్యులు తెలుగు వారే అనే విషయం పాఠకులకు గుర్తు ఉండే ఉంటుంది. ఆ వివరాలు స్వర్ణ యుగము మాసపత్రిక సెప్టెంబరు 2013 సంచికలో తెలియజేయబడ్డాయి.

దేశ స్వాతంత్ర్యానికి పూర్వం భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును కాంగ్రెస్ పార్టీ సమర్థించినప్పటికీ, స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఆ విధమైన రాష్ట్రాల వలన దేశ సమైక్యత దెబ్బతింటుంది అనే ఉద్దేశ్యంతో నెహ్రూ ప్రభృతులు రాష్ట్రాల ఏర్పాటును వాయిదా వేశారు.

మద్రాసు రాష్ట్రంలో కలిసివున్న తెలుగువారు ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమించి 1953 లో "ఆంధ్రరాష్ట్రాన్ని" సాధించుకోవడంతో దేశమంతటా భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం ఉద్యమాలు జరిగి, చివరికి 1956లో దేశంలో ఈనాడు ఉన్న భాషాప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటు జరిగింది.

అందులో భాగంగానే తెలుగు ప్రజల యొక్క కోరిక మేరకు ఆంధ్ర రాష్ట్రం. తెలంగాణ రాష్ట్రం విలీనమై 1956 లో "ఆంధ్రప్రదేశ్" రాష్ట్రం ఏర్పడింది.

ఏ తెలుగు నేల అయితే భాషాప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడటానికి కారణమై,
దేశ సమైక్యతకు తన వంతు ప్రముఖపాత్రను పోషించిందో,
ఇప్పుడు అదే తెలుగు రాష్ట్రం విభజనకు సిద్ధంగా ఉంది.

గురువుల యొక్క దైవీ ప్రణాళికలు ఏ విధంగా ఉంటాయి అనేది అర్థం చేసుకోవడానికి మాయాబజార్ సినిమాలోని ఒక సన్నివేశాన్ని మాస్టరుగారు చెబుతూవుంటారు

శ్రీకృష్ణుడు శశిరేఖకు కానుకగా ఇచ్చిన మాయాదర్పణంలో ఎవరికి ఇష్టమైనవి వారికి కనిపిస్తూవుంటాయి.

వాస్తవానికి ప్రతీ వ్యక్తి "మనస్సు" ఒక మాయాదర్పణమే.

అందులో ఎవరికి ఇష్టమైనవి వారికి కనిపిస్తూవుంటాయి.

మాస్టరుగారు కార్యకర్తల సమావేశంలో ఆర్గనైజేషన్ గురించి ఎవో కొన్ని విషయాలు చెప్పేవారు. అక్కడున్న కార్యకర్తలు ఆ విషయాలను ఎవరికి కావలసినట్టు వారు విడమర్చుకుని వాటని చెబుతూవుంటే,

పాపం మాస్టరుగారు "నా మాటలకు ఈ అర్థాలు కూడా ఉంటాయి అని నాకు ఇప్పుడే తెలిసింది" అని వాపోతూ ఉండేవారు.

మనస్సే కాదు, ప్రపంచాన్ని కూడా మాయ దర్పణంగానే పెద్దలు వర్ణిస్తూవుంటారు. అందులో ఎవరికి కావలసిన దృశ్యాలు వారికి కనిపిస్తూవుంటాయి.

అందుకే స్వర్ణయుగము మాసపత్రికకు ఆంధ్రప్రదేశ్ విభజన అంశం కూడా దైవీ ప్రణాళికలో భాగంగా, వసుదైక కుటుంబం ఏర్పడటంలోని భాగంగా కనిపిస్తూవుంటుంది.

కృష్ణుడు శశిరేఖకు ఇచ్చిన మాయాదర్పణంలో

శశిరేఖకు అభిమన్యుడు కనిపిస్తే,

బలరాముడి భార్యకు బంగారు ఆభరణాలు, సంపదలు కనిపిస్తాయి.

బలరాముడికి దుర్యోధనుడు కనిపిస్తే.

శ్రీకృష్ణుడికి శకుని కనిపిస్తాడు.

శ్రీకృష్ణుడికి శకుని ఎందుకు ఇష్టుడో మనకు అర్థమైతే. తెలంగాణ ఉద్యమ సారథి కేసీఆర్ అంటే గురువులకి ఎంత ఇష్టమో మనకు అర్థమవుతుంది.



వాస్తవానికి ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తెలుగువారు ప్రపంచానికి "స్థానిక స్వపరిపాలన" అనే ఆదర్శాన్ని అందివ్వటానికి ఏర్పడినదే.

☆ కానీ "స్థానిక స్వపరిపాలన" అనేది రాష్ట్రం యొక్క సమగ్రతకు దోహదం చేసినప్పుడే అది ప్రపంచానికి ఆదర్శం అవుతుంది తప్ప, ఒక జాతి యొక్క విభజనకు కారణం అయితే అది ఆదర్శం ఎలా అవుతుంది.

తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటికీ, భారతీయులుగా రెండు ప్రాంతాల ప్రజలు కలిసివుండొచ్చుకదా అని కొంతమంది వాదిస్తున్నారు.

నిజమే, భారతీయులుగా మనం కలిసివుండొచ్చు.

కానీ తెలుగువారిగా కలిసివుండటంలో ఓటమిని చెందినట్లేకదా!

శ్రీ ఓటమి. పరాజయం ప్రపంచానికి ఆదర్శం ఎలా అవుతాయి.

☆ తెలుగువారిగా కలిసివుంటూనే, స్థానిక స్వపరిపాలన, ప్రాంతీయ స్వయం పాలన సాధించగలిగితే,

-- మన దేశానికే కాదు. ప్రపంచంలోని ప్రతీ దేశానికి ఆ విధానం ఆదర్శం అవటమే కాకుండా,

-- ప్రపంచ దేశాలు "ఒకే విశ్వ ప్రభుత్వం" గా ఏర్పడటానికి కూడా అది దోహదం చేస్తుంది.

అందుచేత ఈనాటి రాజకీయ నాయకుల యొక్క మానసికస్థితికి అనుగుణ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అంశం ఎన్ని మలుపులు తిరిగినప్పటికీ,

చివరికి సమైక్య ఆంధ్రప్రదేశ్ అనే ఛత్రంలో తెలుగువారు ప్రపంచానికి స్వయంపాలన. సమైక్యత అనే ఆదర్శాలను అందజేస్తారు అని భావిద్దాం.

☆✡☆

# స్వయంపాలన అనేది దేశానికి, రాష్ట్రానికే కాదు, ప్రతీ ప్రాంతానికీ, ప్రతీ గ్రామానికి విస్తరించాలి

ఆంధ్రులు తమను తాము "ఆత్మాభిమానానికి" ప్రతీకగా అభివర్ణించుకుంటూ ఉంటారు.

ఆత్మాభిమానం ఉన్న వ్యక్తులు సహజంగానే పరాధీనతను ఎక్కువ కాలం సహించలేరు.

అందుచేత తెలుగువారు ఒకవైపు దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడుతూనే,

ఇంకొక వైపు ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో తమిళుల ఆధిపత్యం నుండి బయటపడి స్వయం పాలన సాధించడం కోసం ఉద్యమించారు.

ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించడానికి 1913 లోనే తెలుగువారు "ఆంధ్ర మహాసభ" ను స్థాపించారు.

**ఆత్మాభిమానం ఉన్న వ్యక్తులకు ఉండే సుగుణం ఏమిటంటే,**

వీరిలో ఆత్మజ్ఞానం ఎక్కువగా ఉంటుంది కాబట్టి.

ఆత్మీయత కూడా ఎక్కువే ఉంటుంది.

తన వారి మీద ప్రేమానురాగాలు ఎక్కువగా ఉంటాయి.

ఈ ఆత్మీయ అనుగారాల వలననే ఉమ్మడి మద్రాసు రాష్ట్రం నుండి విడివడి "ఆంధ్ర రాష్ట్రాన్ని" సాధించుకున్న సీమాంధ్ర ప్రజలు,

నిజాం సంస్థానం నుండి విడివడి "తెలంగాణ రాష్ట్రాన్ని" సాధించుకున్న తెలంగాణ ప్రజలు, ఇద్దరూ కలిసి 1956 లో "ఆంధ్రప్రదేశ్" రాష్ట్రంగా ఏర్పడ్డారు.



"స్వయంపాలన, సమైక్యత" అనేవి
ఆత్మ యొక్క సహజమైన లక్షణాలు.

✡ అందుచేత తెలుగువారు ఒకవైపు భిన్నమైన వ్యక్తుల నుండి "స్వయం పాలన" పొందుతూనే,

రెండవ వైపు తనవారితో "సమైక్యత" ను కూడా సాధించారు.

కానీ "స్వయం పాలన" అనేది ఒక దేశానికో, రాష్ట్రానికో పరిమితం కాకూడదు. అది వ్యక్తి, వ్యక్తికి విస్తరించాలి.

అప్పుడే "ఆత్మ స్వాతంత్ర్యం" అనేది మనిషికి సిద్ధిస్తుంది.

**ఆత్మ యొక్క లక్షణం గురించి వివేకానంద ఈ విధంగా చెప్పేవారు,**

సెంటర్ ఈజ్ ఎవ్విరివేర్
సర్కమ్‌ఫెరెన్స్ ఈజ్ నో వేర్

ఆత్మ యొక్క కేంద్రం అన్ని చోట్లా ఉంది.
కానీ దానికి సరిహద్దులు ఎక్కడా లేవు.

ఆ "ఆత్మ యొక్క కేంద్రం" నీ లోనూ ఉంది, నా లోనూ ఉంది, ప్రతీ ప్రాణిలోనూ ఉంది, అన్ని చోట్లా ఉంది.

అన్ని చోట్లా ఉన్న ఆత్మకు సరిహద్దులు ఎక్కడ ఉంటాయి?

అందుచేతనే ఎల్లలు లేని "ఒకే విశ్వ కుటుంబం" ఏర్పడినప్పుడే మానవీయ ఆత్మ తన దైవీ లక్షణాలను పూర్తిగా ప్రకటీకరించగలుగుతుంది.

✡ అందుచేత స్వయం పాలన అనేది వ్యక్తి వ్యక్తికి విస్తరించాలి.

-- తద్వారా సమైక్యత అనేది వ్యక్తి నుండి కుటుంబానికి, గ్రామానికి, ప్రాంతానికి, రాష్ట్రానికి, దేశానికి చివరకు మొత్తం ప్రపంచానికి విస్తరించాలి.

అందుచేత స్వయంపాలన అనేది ఒక దేశానికో, రాష్ట్రానికో పరిమితం కాకూడదు. అది ప్రతీ ప్రాంతానికి, ప్రతీ గ్రామానికీ, ప్రతీ వ్యక్తికి విస్తరించాలి.

✡ గాంధీజి కేవలం దేశ స్వాతంత్ర్యం గురించే కాదు,
గ్రామ స్వరాజ్యం గురించి కూడా తరచుగా చెప్పేవారు.

**అంతేకాదు,**

అర్థరాత్రి 12 గంటలకు స్త్రీలు ఒంటరిగా ప్రయాణించినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అని పేర్కొనేవారు.

స్వాతంత్ర్యము, స్వయంపాలన అనేవి అంతగా విస్తరించాలి.
గ్రామ గ్రామానికి, వ్యక్తి వ్యక్తికీ విస్తరించాలి.

కానీ ఈ స్వయంపాలన అనేది సమైక్యతలో భాగంగా ఉండాలి.

వ్యక్తి స్వేచ్ఛను కుటుంబ సభ్యులు హరించకూడదు.
కుటుంబ సభ్యుల్ని కాదు అని వ్యక్తి ఏశృంఖలంగా ఉండకూడదు.

మన దేశపు రాజకీయ రంగంలో దేశానికి, రాష్ట్రాలకు స్వయంపాలన వచ్చింది తప్ప, ప్రాంతాలకు, గ్రామాలకు అది విస్తరించలేదు.

గ్రామ స్వరాజ్యం గురించి గాంధీజీ కలలు కన్నప్పటికీ,
శాసనాధికారాలు గల ప్రాంతీయ మండళ్ళ ఏర్పాటు గురించి అంబెద్కర్ వంటి పెద్దలు సూచించినప్పటికీ, అవేవీ కార్యరూపం దాల్చలేదు.

అందుచేత ఈ లోపాన్ని సరిజేయడానికే కేసీఆర్ నేతృత్వంలోని తెలంగాణ ఉద్యమాన్ని భగవంతుడు ప్రేరేపించాడు అని, అంతిమంగా "ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజన" అంశం ప్రపంచానికి చాలా మేలు చేస్తుంది అని భావిద్దాం.



# అధికార వికేంద్రీకరణ జరిగినప్పుడే ప్రపంచం "వసుధైక కుటుంబకమ్" గా మారుతుంది

మన దేశంలోని గిరిజన గ్రామాలకు వారి వారి ఆచార వ్యవహారాలకు అనుగుణ్యంగా నియమాలు పెట్టుకుని, పరిపాలించుకునే వెసులుబాటు మన రాజ్యాంగంలో ఉంది.

అనాగరికులు అని మనం భావించే గిరిజనులకే తమను తాము పాలించుకునే స్వయం ప్రతిపత్తి ఉంటే, నాగరికులైన ఒక ప్రాంతానికి తమను తాము పాలించుకునే హక్కు ఎందుకు ఉండకూడదు?

మన రాష్ట్రంలో రాయలసీమ, ఆంధ్ర, తెలంగాణ అనే విస్పష్టమైన ప్రాంతాలు ఉన్నాయి. ఈ ప్రాంతాల యొక్క ఆచార వ్యవహారాలలో చాలా స్పష్టమైన వైరుధ్యం కూడా ఉంది.

అందుచేత ఈ మూడు ప్రాంతాలు తమ తమ ప్రాంతాల ప్రజల మనోభావాలకు అనుగుణ్యంగా శాసనాలను రూపొందించుకుని, దానికి అనుగుణ్యంగా పరిపాలన సాగితేనే ఆ ప్రాంతం ఎక్కువ అభివృద్ధి చెందుతుంది.

కానీ ఈ మూడు ప్రాంతాల మధ్య ఒక సారూప్యత కూడా ఉంది.
అదే తెలుగుభాష.
ఈ మూడు ప్రాంతాల ప్రజల యొక్క యాసలు వేరు కావచ్చు కాని,
భాష మాత్రం ఒకటే.
ఈ మూడు ప్రాంతాల ప్రజల వ్యవహారాలు వేరే కావచ్చు కాని,
హృదయంలోని భావ స్పందనలు ఒకటే.

భావ స్పందనల నుండే భాష ఉద్భవిస్తుంది.
అందుచేత తెలుగువారి యొక్క భావ స్పందనలు ఒకటే.

- అందుచేత ఈ మూడు ప్రాంతాల ప్రజలు స్వయంపాలనను కొనసాగించుకుంటూనే సమైక్యంగా ఉండటం వలన, పరస్పర సహకారంతో మన రాష్ట్రం ఇప్పటి కంటే ఎక్కువ అభివృద్ధిని సాధిస్తుంది.
- కానీ స్వయంపాలన కోసం ఈ మూడు ప్రాంతాలు మూడు ప్రత్యేక రాష్ట్రాలుగా విడిపోతే, పరస్పర సహకారాన్ని కోల్పోతాయి.

ఒకే కుటుంబంలో ఉన్న వ్యక్తుల మధ్య ఉండే సహకారం,
వేరు వేరు కుటుంబాలలోని వ్యక్తుల మధ్య ఉండదుకదా!

అందుచేత ఈ మూడు ప్రాంతాలు శాసనాధికారం కలిగిన "ప్రాంతీయ మండళ్ళు" ఏర్పాటు చేసుకుని, ఒకే సమైక్య రాష్ట్రం యొక్క ఛత్రంలో ఉండటమే తెలుగు ప్రజల అభివృద్ధికి ఎంతో మేలు చేస్తుంది.

మన రాష్ట్రంలోనే కాదు, దేశంలోని అన్ని రాష్ట్రాలలో కూడా ఇటువంటి విస్పష్టమైన ప్రాంతాలు అనేకం ఉన్నాయి. అవి అన్నీ కూడా ప్రాంతీయ మండళ్ళ రూపంలో ఈ విధంగా స్వయంపాలనను పొందటమే ఆయా రాష్ట్రాలకు, ఆయా ప్రాంతాల ప్రజలకు శ్రేయోదాయకం.

వాస్తవానికి స్వయంపాలన కోసం ప్రత్యేక రాష్ట్రాన్ని డిమాండ్ చేస్తున్నది ఒక్క తెలంగాణ ప్రాంతమే కాదు, దేశంలో మొత్తం 50 ప్రాంతాల ప్రజలు స్వయంపాలనను, ప్రతేక రాష్ట్రాన్ని డిమాండ్ చేస్తున్నారు.

మన దేశంలోనే కాదు, ప్రపంచంలోని వందలాది ప్రాంతాలు స్వయంపాలన కోసం డిమాండ్ చేస్తున్నాయి. అనేక చోట్ల ఈ ఉద్యమాలు హింసకు దారితీసి, భీకర రక్తపాతాన్ని సృష్టిస్తున్నాయి.



- భారతదేశం సాగించిన అహింసాయుత స్వాతంత్ర్యోద్యం విజయవంతం అవడంతో, ఆ తరువాత అనేక ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాలు మన దేశం యొక్క బాటలో నడిచి, స్వాతంత్ర్యాన్ని సాధించాయి.
- అదే విధంగా భారతదేశంలో తలయెత్తుతోన్న వివిధ ప్రాంతాలలోని ప్రత్యేక స్వయంపాలన డిమాండ్లకు ఆదర్శవంతమైన పరిష్కారం లభిస్తే, ఆ పరిష్కారం మొత్తం ప్రపంచ దేశాలకే ఆదర్శప్రాయం అవుతుంది.
- అటువంటి పరిష్కారాన్ని చూపించగల నేర్పు 'ఆత్మాభిమానం, ఆత్మీయత' ఈ రెండు గుణాలు అధికంగా ఉన్న తెలుగువారికే ఉంది.

పరాధీనపు కాలంలో తాత్కాలికంగా తెలుగువారు రెండుగా చీలిపోయారు. కొంత మంది ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో జీవిస్తే, ఇంకొంత మంది నైజాం సంస్థానంలో మనుగడ సాగించారు.

- కానీ కాలం కలిసి వచ్చినప్పుడు వారిలోని ఆత్మీయత మళ్ళీ మూడు ప్రాంతాలను ఒకటిగా చేసింది.

మన దేశం విదేశీయుల పాలన నుండి స్వాతంత్ర్యాన్ని పొందినప్పటికీ, పరిపాలనా విధానం మాత్రం ఇప్పటికీ విదేశీ తరహా పాలనే కొనసాగుతోంది.

అందుకే తెల్లదొరలు పోయి,
నల్లదొరలు వచ్చారు అనే మాట మనం వింటూవుంటాం.

తెల్ల దొరల చేతులలోని అధికారం నల్లదొరల చేతులలోకి వచ్చిందితప్ప,
అధికార వికేంద్రీకరణ జరగలేదు.

పాలనాధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చేతులలోనే ఉండి పోయి,
స్థానిక సంస్థలకు, స్థానిక ప్రజా సమూహాలకు బదలాయింపు జరగలేదు.
గాంధీజీ కలలుగన్న "గ్రామ స్వరాజ్యం" ఏర్పడనే లేదు.

ఈనాటి రాజకీయ రంగంలో ప్రజా సంక్షేమం కోసం జీవితాన్ని ధారపోసే నిస్వార్థపరులు ఎంతమంది ఉన్నారో మనకు తెలిసిందే.

❀ తమ తమ స్వార్థ ప్రయోజనాలను నెరవేర్చుకోవడానికి వ్యాపార, పారిశ్రామిక వేత్తలు రాజకీయరంగంలోకి అడుగుపెడుతోన్న కాలం ఇది.

-- ప్రభుత్వాధినేతలు తమ కుటుంబ సభ్యుల చేత భారీ స్థాయి వ్యాపారాలు, పరిశ్రమలు నిర్వహిస్తోన్న కాలం ఇది.

-- అత్యంత ధనవంతులు తప్ప, ఆదర్శవంతులు చట్టసభల సభ్యులుగా ఎన్నిక కాలేని కాలం ఇది.

మన దేశానికి నిజమైన స్వాతంత్ర్యం ఇంకా సిద్ధించలేదు.
తెల్లదొరలు పోయి నల్లదొరలు వచ్చారంతే.

ఇటువంటి వ్యక్తుల పరిపాలనా విధానం సహజంగానే అవినీతితో, అక్రమ పక్షపాతంతో కూడుకొని ఉంటుంది.

అందులోను ఇప్పుడు మనం అనుసరించేవి,
అమెరికా తరహా ఆర్థిక విధానాలాయె.
స్వార్థము, లాభము తప్ప ఇంకొక ధ్యాస ఉండదాయె.

ఇటువంటి పాలకులు, ఆర్థిక విధానాలు ఉన్నప్పుడు సహజంగానే ప్రజలలో ఆత్మీయ భావనలు సన్నగిల్లి, వేర్పాటువాదాలు తలయెత్తుతాయి.

ఈనాటి ఆర్థిక విధానాలలో ప్రజలలో ఆర్థిక వ్యత్యాసాలు పెరిగిపోవడమే కాకుండా, ప్రాంతీయ సమతూకం కూడా బాగా దెబ్బతింటోంది.

2012-13 ఆర్థిక సంవత్సరంలో హైదరాబాద్ నగరం 12,854 కోట్ల మిగులుతో ఉంటే, కోస్తాంధ్ర ప్రాంతం 684 కోట్ల మిగులులో ఉంది.



రాయలసీమ ప్రాంతం 7,005 కోట్ల లోటుతో ఉంటే,
హైదరాబాద్‌లేని తెలంగాణ ప్రాంతం 8,407 కోట్ల లోటుతో ఉంది.

అధికార వికేంద్రీకరణ జరిగితే, ఈ ప్రాంతీయ వ్యత్యాసాలు పూడ్చబడటమే కాకుండా ఒక ప్రాంతం యొక్క వెనుకబాటు తనానికి ఇంకొక ప్రాంతాన్ని నిందించే పరిస్థితి ఉండదు.

ప్రతీ ప్రాంతము తన యొక్క అభివృద్ధికి, వెనుకబాటు తనానికి తానే బాధ్యత వహిస్తుంది.

❀ ప్రాంతీయ మండళ్ళ రూపంలో అధికార వికేంద్రీకరణ కాకుండా,
మొత్తం అన్ని ప్రాంతాలూ చిన్న చిన్న రాష్ట్రాలుగా విడిపోతే,
చివరకు అన్ని ప్రాంతాలూ నష్టపోతాయి.

-- అందులో ముఖ్యంగా తెలంగాణ ప్రాంతమే ఎక్కువగా నష్టపోతుంది.

విభజన వలన తెలంగాణ ప్రాంతం నష్టపోతుంది అని దిగ్విజయ్‌సింగ్ లాంటి కేంద్ర నాయకులే కాదు, "మరో 10 సంవత్సరాల తరవాత తెలంగాణ ప్రాంతం మళ్ళీ ఆంధ్ర ప్రాంతంతో కలవాల్సి వస్తుంది" అని తెలంగాణ ప్రాంతానికి చెందిన బలరాం నాయక్ లాంటి నాయకులు కూడా ప్రకటిస్తున్నారు.

విడిపోయి నష్టపోయిన తరవాత ఎప్పుడో కలిసేకంటే, సమైక్య రాష్ట్రంలో ప్రాంతీయ మండళ్ళ రూపంలో అన్ని ప్రాంతాలూ స్వయంపాలనను పొందితే,

మన దేశానికే కాకుండా, ప్రపంచానికి కూడా తెలుగు ప్రజలు ఎంతో మేలు చేసినవారు అవుతారు.

అందుచేత భగవంతుని అనుగ్రహం వలన ఆ పరిస్థితి ఏర్పడాలి అని, రాష్ట్రం సమైక్యంగానే ఉండాలి అని కోరుకుందాం.

❀✳❀

# అఖండ గురుసత్తా యోగవిద్యా కేంద్రము

ఓవర్ బ్రిడ్జ్ ప్రక్కన, రైల్వే గేటు దగ్గర, నరసయ్య అగ్రహారం,
భీమవరం - 534 203, ప.గో. జిల్లా.

## యోగా థెరపి

భారతీయ ఋషులు అందజేసిన వివిధ యోగపద్ధతులు ఆధ్యాత్మిక ఉన్నతిని కలిగించుటయే కాకుండా, అన్ని రకాల శారీరిక, మానసిక రుగ్మతల నుండి విముక్తిని కలిగిస్తాయి.

ఉదాహరణకు ఓంకార ధ్యానములో

❀ 'అ' కార ఉచ్చారణ వలన క్యాన్సర్ నయం అవుతుంది.

-- 'ఉ' కార ఉచ్చారణ వలన షుగర్ వ్యాధి తొలగిపోతుంది.

-- 'మ' కార ఉచ్చారణ వలన బి.పి., గుండెజబ్బులు తగ్గుతాయి.

ధ్యానముతో పాటు వివిధ ముద్రలను అభ్యసిస్తే,

❀ చిన్ముద్ర వలన మానసిక ఒత్తిడి, నిద్రలేమి నయం అవుతాయి.

-- పృథ్వీ ముద్ర వలన అలసట, నిరుత్సాహం తొలగిపోతాయి.

-- వాయు ముద్ర వలన కీళ్ళవాతము, పార్కిన్‌సన్, గౌట్ మొదలైన వాతానికి సంబంధించిన వ్యాధులు నయం అవుతాయి.



-- సూర్య ముద్ర వలన "బరువు" తగ్గుతారు.

-- ప్రాణ ముద్ర వలన నరాల బలహీనత తగ్గుతుంది

-- అపాన ముద్ర వలన గ్యాస్ట్రిక్ ట్రబుల్, మల బద్ధకం, మొలల వ్యాధి, దంత వ్యాధులు తగ్గుతాయి.

-- అపాన వాయు ముద్ర వలన గుండె జబ్బులు తగ్గుతాయి.

-- లింగ ముద్ర వలన ఊపిరితిత్తుల వ్యాధులు తగ్గుతాయి.

-- ధ్యాన ముద్ర వలన వెన్నునొప్పి, తలనొప్పి తగ్గుతాయి.

వివిధ అనారోగ్యాలను నివారించుటలో ఆసనాలు, సూర్య నమస్కారాల యొక్క ఉపయోగము అందరికీ తెలిసినదే.

ఈ వివిధ యోగ పద్ధతులతో పాటు, ఆహార నియమాలను పాటించుట ద్వారా వివిధ శారీరిక, మానసిక అనారోగ్యాలను తొలగించుకునే శిక్షణ "యోగవిద్యా కేంద్రము" నందు

"సోమవారం నుండి శుక్రవారం" వరకు ఈ దిగువన తెలిపిన వేళలలో ఇవ్వబడును.

ఆరోగ్యవంతులు కూడా ఈ వివిధ సాధనలను నేర్చుకుని,
వ్యక్తిత్వ వికాసాన్ని, ఆధ్యాత్మిక ఉన్నతిని పొందవచ్చును.

5 రోజులకు **రుసుము** : రూ. 500.00

**సమయము** : ఉ. 7.00 - 8.00
సా. 5.00 - 6.00

వివరాలకు : గురు సీతారామ్, ఫోన్ నెం. 90106 47325
78421 33860